జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



## భద్రాద్రి కొత్తగూడెం

శుక్రవారం | 25 | సెప్టెంబర్ | 2026 ♦ పేజీలు : 7


# తాలిపేరు ప్రాజెక్టు 13 గేట్లు ఎత్తివేత



**చర్ల, సెప్టెంబర్ 24:(ప్రజా జ్యోతి):** చర్ల మండలంలోని తాలిపేరు ప్రాజెక్టుకు ఎగువ ప్రాంతాల నుంచి వరద నీరు వస్తుండటంతో అధికారులు అప్రమత్తమయ్యారు. గురువారం సాయంత్రం 5 గంటల సమయంలో ప్రాజెక్టు 13 గేట్లను 2 అడుగుల మేర ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం ప్రాజెక్టు నుంచి 17,732 క్యూసెక్కుల నీరు విడుదలవుతోంది అని ఇందులో ఎడమ ప్రధాన కాలువకు 60 క్యూసెక్కులు, కుడి ప్రధాన కాలువకు 12 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు అని ప్రాజెక్టులోకి 13,500 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతోంది అని అధికారులు తెలిపారు .ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం (ఎఫ్ఆర్ఎల్) 74 మీటర్లు కాగా

మిగతా 2 లో...

# అర్హులైన నిరుపేదలకే డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు



- రాజకీయ జోక్యానికి తావులేకుండా లక్కీ డ్రా ద్వారా 360 మంది లబ్ధిదారుల ఎంపిక
- పేదల సొంతింటి కల సాకారమే లక్ష్యం: కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

**పాల్వంచ, సెప్టెంబర్ 24, ప్రజాజ్యోతి:** అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి సొంతింటి కలను నెరవేర్చడమే తమ లక్ష్యమని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించినట్లు ఆయన తెలిపారు. పాల్వంచ పురపాలక సంఘం పరిధిలోని నిరుపేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను గురువారం స్థానిక పెద్దమ్మగుడి వద్ద ఉన్న ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అంకిత్‌తో కలిసి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎటువంటి రాజకీయ జోక్యానికి తావులేకుండా, నిజమైన పేదరికాన్ని ప్రధాన ప్రామాణికంగా తీసుకుని లక్కీ డ్రా ద్వారా మొత్తం 360 మంది లబ్ధిదారులను ఎంపిక చేసినట్లు వెల్లడించారు. గూడు లేని నిరుపేదలకు ఇళ్లు దక్కాలనే సంకల్పంతో

మిగతా 2 లో...

- మళ్లీ డ్రామాలకు తెరలేపిన పువ్వాడ, రేగా.. !
- పదేళ్లు దోచుకుతిని.. ఇప్పుడు విద్యుత్ ప్లాంట్ల పేరుతో కొత్త నాటకం..!
- ఉమ్మడి ఖమ్మంను పీల్చి పిప్పి చేసిన బీఆర్ఎస్...
- ప్రజలను నమ్మించి మోసం చేసిన బీఆర్ఎస్.. పథకాలన్నీ కమీషన్లకే అంకితం..!
- హైదరాబాద్ లో మకాం...ఉమ్మడి ఖమ్మంలో ఫోజులు...
- రాజకీయ సేవ కాదు, స్వార్థ రాజకీయం..!
- ఖమ్మం మీడియాను అడ్డం పెట్టుకుని ఫేక్ ఇమేజ్... బీఆర్ఎస్ బండారం బట్టబయలు..!
- ప్రజల సమస్యలు గాలికి.. సెల్ఫీ రాజకీయాలకు కొదవ లేదు..!
- కరెంటు కోతలంటూ బూటకపు ప్రచారం..
- చింత చచ్చినా పులుపు చావని బీఆర్ఎస్..
- అధికారం పోయినా దోపిడీ బుద్ధి పోలేదు..!
- మళ్లీ నమ్మితే ఉమ్మడి ఖమ్మంకు శాపమే..!
- ఖమ్మం గడ్డపై బీఆర్ఎస్ కథ ముగిసింది
- ఎన్ని డ్రామాలు చేసినా ప్రజలు నమ్మే పరిస్థితి లేదు..!




2 లో..

## రాష్ట్రాన్ని చీకట్లోకి నెట్టిన బీఆర్ఎస్ కు

# ఇప్పుడు వెలుగు కావాలా..?

పదేళ్లు ఉమ్మడి ఖమ్మంను పీల్చి పిప్పి చేసిన బీఆర్ఎస్ మళ్లీ కొత్త డ్రామాకు తెరలేపింది. అధికారంలో ఉన్నప్పుడు కేటీపీఎస్, బీటీపీఎస్ విద్యుత్ ప్లాంట్లను పట్టించుకోని బీఆర్ఎస్ కు ఇప్పుడు గుర్తొచ్చాయా..? రాష్ట్రాన్ని చీకట్లోకి నెట్టిన బీఆర్ఎస్ కు వెలుగు కావాలా..? ఇది ప్రజా సేవ కాదు, కేవలం రాజకీయ పునరావాసం కోసం చేస్తున్న చీప్ స్టంట్ అని స్పష్టంగా తెలుస్తోంది. స్థానిక సమస్యలను గాలికి వదిలేసి హైదరాబాద్ లో మకాం పెట్టిన మాజీ మంత్రి పువ్వాడ, ఖమ్మం మీడియాను వెంటేసుకుని ఫోటోలకు ఫోజులు ఇవ్వడం గమనార్హం.

# బ్రతికి ఉన్న మనిషినే చంపేశారా!






6 లో..

♦ రూ.3 లక్షలు అప్పుగా ఇచ్చి.. ఇంటినే కాజేశారా? ♦ ఇంటి యజమాని, అతని భార్య పేర్లతో ఫేక్ డెత్ సర్టిఫికెట్లు! ♦ దర్జాగా రిజిస్ట్రేషన్.. ఆపై మ్యూటేషన్ ♦ ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ జారీ చేసినవారెవ్వరో? ♦ ఇంటి పన్ను చెల్లించేందుకు వెళ్లడంతో వెలుగులోకి వచ్చిన వ్యవహారం ♦ నకిలీ పత్రాలతో రిజిస్ట్రేషన్ వెనుక సూత్రధారులు.. పాత్రధారులు ఎవరు? ♦ ఓ శాఖ అధికారి ఫేక్ సర్టిఫికెట్లపై అటేస్టేట్ చేసిన వైనం ♦ తనకు న్యాయం చేయాలని బాధితుడి డిమాండ్ ♦ ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరపాలని వేడుకోలు ♦ బాధ్యులు, సహకరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్

# కేటీపీఎస్ గేట్ ఎదుట బీఆర్ఎస్ నేతల ధర్నా




6 లో...

## తాలిపేరు ప్రాజెక్టు 13 గేట్లు ఎత్తివేత

(మొదటి పేజీ తరువాయి...)

ప్రస్తుత నీటిమట్టం 73.39 మీటర్లుగా ఉంది. ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 730 మిలియన్ క్యూబిక్ ఫీట్లు (ఎంసీఎఫ్టీ) కాగా, ప్రస్తుతం 615 ఎంసీఎఫ్టీ నీరు నిల్వ ఉంది. క్రెస్ట్ స్థాయి 69 మీటర్లుగా అధికారులు తెలిపారు. ఛత్తీస్‌గఢ్ నుంచి ఇంకా వరద వచ్చే అవకాశం ఉందని, రైతులు కాలువల వద్దకు వెళ్లవద్దని సూచించారు.

## అర్హులైన నిరుపేదలకే డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు



(మొదటి పేజీ తరువాయి...)

అధికారుల సమక్షంలో ప్రజాప్రతినిధులు, ప్రజల ముందే ఎంపిక ప్రక్రియను పూర్తి చేశామని తెలిపారు. ప్రస్తుతం ఇళ్లకు ఎంపిక కాని అర్హులైన నిరుపేదలకు కూడా దశలవారీగా న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. సొంత గూడు సమకూరిన లబ్ధిదారుల ముఖాల్లో ఆనందం చూడటం ఎంతో సంతోషాన్ని కలిగించిందన్నారు. పేదల మౌలిక వసతులు, నివాస సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తామని కూనంనేని సాంబశివరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్, డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత కుమారి, ఆర్డీఓ మధు, కార్పొరేషన్ కమిషనర్ కె. సుజాత, తహసీల్దార్ దారా ప్రసాద్, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, సీపీఐ, కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## పూసుగూడెంలో గణనాథుడిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే మెచ్చా





**ములకలపల్లి సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి):** మండలంలోని పూసుగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాన్ని అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి మెచ్చా నాగేశ్వరరావు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు. అనంతరం గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు మెచ్చా నాగేశ్వరరావును శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ ధర్మ, భూక్య నంద, భూక్య నాగరాజు, శివ, బానోత్ దుర్గాప్రసాద్, చరణ్, పూనం గణేష్ తదితరులు పాల్గొన్నారు..

# రాష్ట్రాన్ని చీకట్లోకి నెట్టిన బీఆర్ఎస్ కు ఇప్పుడు వెలుగు కావాలా..?

**బీఆర్ఎస్ హయాంలో ఏ పథకం అమలు కాలేదు, జరిగింది కేవలం కమీషన్ల దందా మాత్రమే అని కనిపిస్తోంది. ప్రస్తుతం కరెంటు కోతలంటూ బూటకపు ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని తేటతెల్లం అవుతోంది. చింత చచ్చినా పులుపు చావని బీఆర్ఎస్ ను ఖమ్మం ప్రజలు ఇక నమ్మరని ప్రతి గుమ్మానికి అర్థం అవుతోంది.**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్రైమ్ ప్రతినిధి/మణుగూరు, సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి) :** ఉమ్మడి ఖమ్మంలో బీఆర్ఎస్ చేస్తున్న హడావుడి చూస్తుంటే ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. పదేళ్ల అధికారంలో ఒక్క పరిశ్రమ తీసుకురాని దద్దమ్మలు, ఇప్పుడు ఉన్న విద్యుత్ ప్లాంట్లు బీటీపిఎస్, కేటీపీఎస్ ల దగ్గరకు గురువారం వెళ్లి పరామర్శ నాటకం ఆడటం సిగ్గుచేటని తెలుస్తోంది. మాజీ మంత్రి పువ్వాడకు ఖమ్మంతో సంబంధం తెగిపోయి చాలా రోజులైందని, ప్రస్తుతం ఉంటున్నది హైదరాబాద్ లోనే, తిరిగేది ఫామ్ హౌస్ ల చుట్టూ, ఇదే ధోరణిలో రేగా కాంతారావు ఫారెన్ ట్రిప్స్ వేస్తూ ఎంజాయ్ లు చేస్తున్నారని కనిపిస్తోంది. అధికారంలో ఉన్నప్పుడు స్థానిక నిరుద్యోగులకు ఒక్క ఉద్యోగం ఇప్పించని ఘనత బీఆర్ఎస్ ది. ఇప్పుడు కార్మికులపై ప్రేమ ఉన్నట్లు నటిస్తూ కెమెరాల ముందు బిల్డప్ ఇస్తున్నారు. ఉమ్మడి ఖమ్మం మీడియాలో కొందరిని మేనేజ్ చేసుకుని రోజుకో ఫోటో వదలడం తప్ప ప్రజలకు ఒరిగిందేమీ లేదని స్పష్టంగా కనపడుతోంది. బీఆర్ఎస్ హయాంలో అన్ని పథకాలు కేవలం కాగితాలకే పరిమితం, డబ్బులన్నీ కల్వకుంట్ల కుటుంబం, వారి అనుచరుల జేబుల్లోకి వెళ్లాయని జగమెరిగిన సత్యం. కానీ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి, ఇప్పుడు కరెంటు లేదు అంటూ దొంగ ఏడుపులు ఏడుస్తున్నారు. నిజానికి 24 గంటల కరెంటు అని చెప్పి లక్షల కోట్ల అప్పులు చేసి విద్యుత్ వ్యవస్థను నాశనం చేసింది బీఆర్ఎస్ అని తెలుస్తోంది.

**పదేళ్లు దోచుకుతిని.. ఇప్పుడు ప్లాంట్ల పేరుతో కొత్త నాటకం..!**

పదేళ్ల పాటు అధికారాన్ని అడ్డం పెట్టుకుని ఖమ్మంను అడ్డంగా దోచుకున్న బీఆర్ఎస్, ఇప్పుడు విద్యుత్ ప్లాంట్ల సందర్శన పేరుతో మరో దోపిడీ నాటకానికి తెరలేపింది. అధికారం లో ఉన్నప్పుడు ఒక్క కొత్త పరిశ్రమ తీసుకురాని చేతకాని ప్రభుత్వం, ఇప్పుడు ఉన్న పరిశ్రమల దగ్గరకు వెళ్లి మొసలి కన్నీరు కార్చడం చూస్తే ప్రజలు నవ్వుకుంటున్నారు. ఇదంతా కార్మికులపై ప్రేమతో కాదు, తమ అనుచరులకు కాంట్రాక్టులు, ప్యాకేజీలు దండుకోవడానికి వేసిన పక్కా స్కెచ్ అర్థం అవుతోంది. మాజీ మంత్రి పువ్వాడకు ఖమ్మం సమస్యలు పట్టవు, కావాల్సింది కెమెరాల ముందు ఫోజులు మాత్రమేనని కనపడుతోంది. పదేళ్లు లూటీ చేసిన సొమ్ముతో హైదరాబాద్ లో విలాసవంతమైన జీవితం గడుపుతూ, ఎన్నికలు దగ్గర పడగానే ఖమ్మంలో ప్రత్యక్షమవుతున్నారు. ఈ చౌకబారు డ్రామాలను ఖమ్మం ప్రజలు ఎప్పుడో పసిగట్టడంతో, బీఆర్ఎస్ బండారం బట్టబయలైంది.

**ప్రజలను నమ్మించి మోసం చేసిన బీఆర్ఎస్ – పథకాలన్నీ కమీషన్లకే అంకితం..!**

బీఆర్ఎస్ పాలన అంటేనే మోసాల పాలన, ప్రజలను నమ్మించి గొంతు కోసిన పదేళ్ల చరిత్ర. దళిత బంధు, రైతు బంధు, గొర్రెల పంపిణీ ఏ పథకం చూసినా అడుగడుగునా కమీషన్ల దందానే నడిచింది. అర్హులకు పథకాలు అందలేదు, బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకుల జేబులు మాత్రం నిండాయి. ఖమ్మంలో ఒక్క గ్రామంలో కూడా పథకం సక్రమంగా అమలు కాలేదని ప్రజలే సాక్ష్యం చెబుతున్నారు. పైసా పని చేయకుండా పర్సెంటేజీలు తీసుకుని తెలంగాణ ఖజానాను ఖాళీ చేసింది బీఆర్ఎస్ తెలుస్తోంది. ప్రజల సొమ్ముతో తమ కుటుంబాలను, ఫామ్ హౌస్ లను నింపుకోని . ఇప్పుడు మళ్లీ ప్రజల ముందుకు వచ్చి నీతులు చెప్పడంతో ఉమ్మడి ఖమ్మం ప్రజలు ఛీ కొడుతున్నారు.

**పువ్వాడ, రేగా హైదరాబాద్ లో మకాం.. ఉమ్మడి ఖమ్మంలో ఫోజులు – ప్రజా సేవ కాదు, స్వార్థ రాజకీయం..!**

ఖమ్మం ప్రజలను వదిలేసి హైదరాబాద్ లో లగ్జరీ జీవితం గడుపుతున్న పువ్వాడ, రేగా తీరుపై ఉమ్మడి ఖమ్మం జిల్లాలో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఎన్నికలప్పుడు మాత్రమే ఖమ్మం గుర్తొచ్చే వీరికి ప్రజా సేవతో ఏం సంబంధం లేదు, ఉన్నదంతా స్వార్థ రాజకీయమే అని స్పష్టంగా తెలుస్తోంది. స్థానిక సమస్యలు ఏవీ పట్టించుకోరు, కానీ ఫోటోల కోసం మాత్రం ఖమ్మం మీడియాను వెంటేసుకుని తిరుగుతున్నారు. రోడ్లు అధ్వాన్నంగా ఉన్నా, రైతులు ఇబ్బందుల్లో ఉన్నా వీరికి పట్టదు. కానీ హైదరాబాద్ ఫామ్ హౌస్ లలో మకాం పెట్టి, ఖమ్మంకు వచ్చినప్పుడు మాత్రం పెద్ద నాయకుల్లా బిల్డప్ ఇచ్చేస్తున్నారు. ఇది సేవ కాదు, కేవలం తమ ఉనికిని కాపాడుకోవడానికి చేస్తున్న చీప్ స్టంట్ అని ప్రజలు గుర్తించారు. ఇలాంటి విద్యుత్ ప్లాంట్ పర్యటనలతో ప్రజలను మభ్యపెట్టాలని చూస్తే ఉమ్మడి ఖమ్మం ప్రజలు తరిమి కొడతారని రాజకీయ మేధావులు స్పష్టం చేయడం గమనార్హం.

**కరెంటు కోతలంటూ బూటకపు ప్రచారం. చీకట్లోకి నెట్టిన బీఆర్ఎస్ కు ఇప్పుడు వెలుగు కావాలా..?**

బీఆర్ఎస్ చేస్తున్న కరెంటు కోతల ప్రచారం పచ్చి అబద్ధం, బూటకపు డ్రామా అని ఉమ్మడి ఖమ్మం జిల్లాలో తేలిపోయింది. పదేళ్లు అధికారంలో ఉండి తెలంగాణ విద్యుత్ వ్యవస్థను లక్ష కోట్ల అప్పుల్లో ముంచి, ఇప్పుడు వెలుగులు లేవంటూ దొంగ ఏడుపు ఏడవడం గమనార్హం. 24 గంటల కరెంటు అని గప్పాలు కొట్టిన వారే, కమీషన్ల కోసం ప్రైవేట్ కంపెనీలతో ఒప్పందాలు చేసుకుని రాష్ట్రాన్ని చీకట్లోకి నెట్టిన ఘనత బీఆర్ఎస్ ది. డిస్కంలను దివాళా తీయించి, ఇప్పుడు కొత్త ప్రభుత్వంపై బురద జల్లుతున్నారు. ఖమ్మంలో రైతులు, పరిశ్రమలు వీరి హయాంలోనే అంధకారంలో మగ్గారు. అధికారం పోయిన బాధలో ఇలాంటి ఫేక్ ప్రచారాలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని, ఈ ఫేక్ ప్రచారాలను ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు నమ్మరని అర్థం అవుతుంది.

**చింత చచ్చినా పులుపు చావని బీఆర్ఎస్.. అధికారం పోయినా దోపిడీ బుద్ధి పోలేదు..!**

చింత చచ్చినా పులుపు చావని చందంగా బీఆర్ఎస్ తీరు కనిపిస్తుంది. అధికారం పోయినా దోపిడీ బుద్ధి మాత్రం పోలేదు. పదేళ్లు రాష్ట్రాన్ని పీల్చి పిప్పి చేసి, ఖజానా ఖాళీ చేసినా వీరి ఆకలి ఇంక తీరలేదు. ఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్నా విద్యుత్ ప్లాంట్ల పేరుతో, పర్యటనల పేరుతో మళ్లీ వసూళ్లకు తెరలేపారు. పువ్వాడ, రేగా లాంటి నాయకులు ఖమ్మంలో తిరుగుతున్నది ప్రజా సేవ కోసం కాదు, మళ్లీ కమీషన్లు, కాంట్రాక్టులు ఎలా కొట్టేయాలా అనే ఆలోచనతోనే ఉన్నారని అర్థం అవుతోంది. అధికారంలో ఉన్నప్పుడు చేసిన అరాచకాలు, భూ కబ్జాలు, ఇసుక దందాలు ప్రజలు మర్చిపోలేదని తెలుస్తుంది. కుర్చీ పోయినా కబ్జా బుద్ధి, దోపిడీ ఆలోచన బీఆర్ఎస్ నాయకుల్లో ఇంకా అలాగే ఉందని ఈ విద్యుత్ ప్లాంట్ డ్రామాలే రుజువు చేస్తున్నాయి.

**ఉమ్మడి ఖమ్మం గడ్డపై బీఆర్ఎస్ కథ ముగిసినట్టే..!**

ఎన్ని డ్రామాలు చేసినా ప్రజలు నమ్మరు, ఉమ్మడి ఖమ్మం గడ్డపై బీఆర్ఎస్ కథ ఎప్పుడో ముగిసిపోయిందని, ఇక ఎన్ని డ్రామాలు చేసినా ప్రజలు నమ్మే పరిస్థితి లేదని తెలుస్తోంది. పదేళ్ల పాటు ఇచ్చిన హామీలన్నీ గాలికి వదిలేసి, ఖమ్మంను అభివృద్ధిలో అట్టడుగుకు నెట్టిన ఘనత బీఆర్ఎస్ దేనని తేటతెల్లం అవుతోంది. ఇప్పుడు ప్లాంట్ల సందర్శన, పరామర్శల పేరుతో చేస్తున్నవన్నీ చివరి ప్రయత్నాలు మాత్రమే అని తెలుస్తోంది. పువ్వాడ, రేగా ఎంత హంగామా చేసినా, మీడియాను వెంటేసుకుని ఎన్ని ఫోటోలు దిగినా ఉమ్మడి ఖమ్మం ప్రజల్లో కనీసం నమ్మకం లేదని గట్టిగా వినిపిస్తోంది. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, వీరి నాటకాలు, వీరి స్వార్థ రాజకీయాలు అర్థమైపోయాయని, వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ను ఉమ్మడి ఖమ్మం గడ్డ నుండి శాశ్వతంగా తరిమికొట్టడం ఖాయమని ప్రజల ద్వారా స్పష్టంగా కనపడుతోంది.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దు
- లోతట్టు ప్రాంత ప్రజలు మరింత జాగ్రత్త వహించాలి
- అన్ని శాఖల అధికారులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలి
- ప్రజల భద్రతే మా ప్రధాన బాధ్యత
- పినపాక ఎమ్మెల్యే : పాయం వెంకటేశ్వర్లు



**మణుగూరు, సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి):** భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పినపాక నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గురువారం ఒక ప్రకటనలో ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తుఫాన్ ప్రభావంతో పినపాక నియోజకవర్గంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో నియోజకవర్గ ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే పాయం సూచించారు.అత్యవసరమైతే తప్ప ఎవరూ బయటకు రావద్దని, లోతట్టు ప్రాంతాల ప్రజలు మరింత జాగ్రత్త వహించాలని ఆయన కోరారు. వాగులు, వంకలు, చెరువులు, కాలువలు పొంగిపొర్లే అవకాశం ఉన్నందున వాటిని దాటే ప్రయత్నం చేయవద్దని తెలిపారు. అదే విధంగా విద్యుత్ స్తంభాలు, తెగిపడిన విద్యుత్ తీగలకు దూరంగా ఉండాలని, భారీ వర్షాలు, ఈదురుగాలుల సమయంలో చెట్ల కింద నిలబడవద్దని సూచించారు. ప్రజలకు ఎలాంటి అత్యవసర పరిస్థితి ఎదురైనా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని చెప్పారు. ప్రభుత్వ యంత్రాంగం ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి, అధికారుల సూచనలు పాటించి ప్రజలు సురక్షితంగా ఉండాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.

## 4 కిలోల మగ శిశువుకు సాధారణ ప్రసవం

- చర్ల సీహెచ్‌సీ వైద్యుల సేవలతో సురక్షిత ప్రసవం
- సకాలంలో వైద్యం తల్లి, శిశువు క్షేమం



**చర్ల, సెప్టెంబర్ 24: (ప్రజా జ్యోతి):** మారుమూల ప్రాంతమైన చర్లలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో 4 కిలోల బరువున్న మగ శిశువు సాధారణ ప్రసవం ద్వారా జన్మించాడు. చర్ల మండలం ఉంజుపల్లికి చెందిన ఇర్పా విష్ణుప్రియ (20) గురువారం ఉదయం ప్రసవ వేదనతో చర్ల సామాజిక ఆరోగ్య కేంద్రానికి చేరుకున్నారు.విష్ణుప్రియకు ఇది రెండో కాన్పు. ఉదయం 10 గంటలకు ఆసుపత్రికి చేరుకున్న ఆమెను వైద్య సిబ్బంది పరీక్షించగా ప్రసవం తుది దశలో ఉన్నట్లు గుర్తించారు. వెంటనే అవసరమైన వైద్య సేవలు అందించడంతో ఉదయం 11.05 గంటలకు 4 కిలోల బరువున్న మగ శిశువు సాధారణ ప్రసవం ద్వారా జన్మించాడు.జన్మించిన వెంటనే శిశువు ఏడవడంతో పాటు తల్లి, శిశువు ఇద్దరూ ఆరోగ్యంగా ఉన్నట్లు వైద్య సిబ్బంది తెలిపారు. ప్రసవానంతరం తల్లికి అధిక రక్తస్రావం లేకుండా పరిస్థితి నిలకడగా ఉందని అన్నారు.మారుమూల ప్రాంతమైన చర్లలో ప్రభుత్వ ఆసుపత్రిలో సురక్షితమైన ప్రసూతి సేవలు అందుబాటులో ఉండటం స్థానిక ప్రజలకు ప్రభుత్వ వైద్యంపై నమ్మకాన్ని పెంచుతోందని తెలిపారు.ఈ ప్రసవంలో వైద్యుడు డాక్టర్ సంకీర్త్, నర్సింగ్ అధికారి రేణుక, శస్త్రచికిత్స సహాయకురాలు స్నేహ, నర్సింగ్ అధికారి కల్యాణి తదితరులు వైద్య సేవలందించారు.

## ఐలాపురం బ్రిడ్జిపై భారీ గోతులు

- పట్టించుకోని ప్రభుత్వం: రేగా కాంతారావు



**పినపాక, సెప్టెంబర్ 24(ప్రజాజ్యోతి)** పినపాక మండలం మణుగూరు–ఏటూరునాగారం ప్రధాన రహదారిపై ఐలాపురం బ్రిడ్జి వద్ద పెద్దపెద్ద గోతులు ఏర్పడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. గురువారం పినపాక మండల అధ్యక్షుడు సతీష్ రెడ్డితో కలిసి బ్రిడ్జి ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు. బ్రిడ్జిపై రహదారి దెబ్బతినడంతో ఇనుప సువ్వలు బయటకు వచ్చి ప్రమాదకరంగా మారిన పరిస్థితిని పరిశీలించారు. నిత్యం ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని రేగా కాంతారావు విమర్శించారు. వెంటనే బ్రిడ్జిపై ఏర్పడిన గోతులను పూడ్చి, ఇనుప సువ్వ లు బయటకు రాకుండా మరమ్మతులు చేపట్టి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆయన డిమాండ్ చేశారు.

## గంజాయి కేసులో కీలక చర్య.. నిందితుడి రూ.21.15 లక్షల ఆస్తుల జప్తు



**పినపాక, సెప్టెంబర్ 24(ప్రజాజ్యోతి)** గంజాయి అక్రమ రవాణా కేసులో నిందితుడికి చెందిన ఆస్తులను పోలీసులు జప్తు చేశారు. ఆర్థిక దర్యాప్తులో భాగంగా నిందితుడి పేరుతో ఉన్న రెండు కార్లు, ఒక మోటార్ సైకిల్‌తో పాటు అతని భార్యకు సంబంధించిన బ్యాంకు ఖాతాను సైతం ఫ్రీజ్ చేసి, న్యాయస్థానం ఉత్తర్వుల మేరకు జప్తు చేసినట్లు ఏడూళ్ల బయ్యారం సీఐ వెంకటేశ్వరరావు తెలిపారు. 2025 ఆగస్టు 28న ఏడూళ్ల బయ్యారం పోలీస్‌స్టేషన్‌లో నమోదైన క్రైమ్ నంబర్ 136/2025, ఎన్‌డీపీఎస్ చట్టంలోని 8(C) r/w 20(b)(ii)(C), 27(A), 29 సెక్షన్ల కింద కేసులో పల్లపు రఘు నిందితుడిగా ఉన్నారు. గంజాయి అక్రమ కొనుగోలు, రవాణా ద్వారా సంపాదించినట్లు గుర్తించిన ఆస్తులపై పోలీసులు ఆర్థిక దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో నిందితుడి పేరుతో ఉన్న రెండు కార్లు, ఒక మోటార్ సైకిల్‌తో పాటు అతని భార్య బ్యాంకు ఖాతాను గుర్తించారు. చెన్నై కాంపిటెంట్ అథారిటీ నుంచి ఫ్రీజింగ్ ఆర్డర్ పొందిన అనంతరం, గౌరవ న్యాయస్థానం ఆదేశాల మేరకు వాటిని జప్తు చేశారు. జప్తు చేసిన ఆస్తులు, బ్యాంకు ఖాతా మొత్తం విలువ సుమారు రూ.21,15,907గా ఉన్నట్లు సీఐ తెలిపారు. జప్తు చేసిన ఆస్తులకు సంబంధించిన నిందితుడు పల్లపు రఘు (35), ఎల్లయ్య కుమారుడు. కారు డ్రైవర్‌గా పనిచేస్తున్న ఆయన సిద్దిపేట జిల్లా చిన్నకోడూర్ మండలం మండేపల్లి గ్రామానికి చెందినవాడు. ప్రస్తుతం హైదరాబాద్‌లోని ఉప్పల్‌లో నివాసం ఉంటున్నట్లు పోలీసులు తెలిపారు. గంజాయి అక్రమ కొనుగోలు, రవాణాకు పాల్పడే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు, నేరాల ద్వారా సంపాదించిన ఆస్తులను గుర్తించి జప్తు చేసేందుకు నిరంతరం చర్యలు చేపడుతున్నామని సీఐ వెంకటేశ్వరరావు తెలిపారు. కేసులో నిందితుడిని అరెస్టు చేయడంతో పాటు నేరాల ద్వారా సంపాదించిన ఆస్తులను గుర్తించి జప్తు చేసేలా సమర్థవంతంగా దర్యాప్తు చేపట్టిన ఏడూళ్ల బయ్యారం సీఐ వెంకటేశ్వరరావు, ఎస్ఐ, పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు.

## వర్షాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- చర్ల సర్పంచ్ పూజారి సామ్రాజ్యం



**చర్ల, సెప్టెంబర్ 24: (ప్రజా జ్యోతి):** చర్ల మండలంలో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చర్ల సర్పంచ్ పూజారి సామ్రాజ్యం సూచించారు. వర్షాల తీవ్రత దృష్ట్యా అత్యవసర పనులు ఉంటే తప్ప ప్రజలు బయటకు రావద్దని, ప్రయాణాల సమయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని కోరారు.చిన్నపిల్లలు, వృద్ధులు, మహిళలు అవసరం లేకుండా బయటకు రాకుండా కుటుంబ సభ్యులు జాగ్రత్తలు తీసుకోవాలని ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, విద్యుత్ స్తంభాలు, తెగిపోయిన విద్యుత్ తీగలు, చెట్లకు దూరంగా ఉండాలని తెలిపారు. వర్షాల సమయంలో వాగులు, వంకలు, కాలువలు దాటేందుకు ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రయత్నించవద్దని హెచ్చరించారు.ప్రజలకు ఏదైనా అత్యవసర సమస్య ఎదురైతే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని కోరారు. గ్రామపంచాయతీ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటారని అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. వర్షాలు తగ్గే వరకు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉంటూ సురక్షితంగా ఉండాలని సర్పంచ్ పూజారి సామ్రాజ్యం విజ్ఞప్తి చేశారు.

## సాయిబాబా ఆలయానికి రూ.3.5 లక్షల రథం బహుకరణ



**బూర్గంపహాడ్, సెప్టెంబరు 24 (ప్రజా జ్యోతి):** బూర్గంపహాడ్ మండలం సారపాకలోని షిరిడి పుష్కర ద్వారక సాయిబాబా ఆలయానికి ఇరవెండి గ్రామానికి చెందిన తాళ్లూరి పంచాక్షరయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.3.5 లక్షల విలువైన రథాన్ని బహుకరించారు. గురువారం ట్రస్ట్ చైర్మన్ తాళ్లూరి పంచాక్షరయ్య, ట్రస్ట్ డైరెక్టర్ వల్లూరిపల్లి వంశీకృష్ణ–విజయరేణుక దంపతులు ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ బాధ్యులకు రథాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ తాళ్లూరి పంచాక్షరయ్య మాట్లాడుతూ.. తమ కుమారుడు, తానా మాజీ అధ్యక్షుడు తాళ్లూరి జయశేఖర్–నీలిమ దంపతుల సౌజన్యంతో సాయిబాబా స్వామివారికి రథాన్ని సమర్పించినట్లు తెలిపారు. భక్తుల ఆధ్యాత్మిక కార్యక్రమాలకు, ఆలయ ఉత్సవాల్లో రథాన్ని వినియోగించుకునేలా ఈ విరాళాన్ని అందించినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సింగమనేని భాస్కర్రావు,తీగల జీవన్ రెడ్డి,ఊటుకూరి రమణమూర్తి,అక్కెర భాస్కరాచారి,కొత్తపల్లి సత్యనారాయణ,రామారావు తదితరులు పాల్గొన్నారు.

## గణపతి సన్నిధిలో ఘనంగా కుంకుమ పూజ

- నవరాత్రి ఉత్సవాల్లో ఘనంగా నిర్వహణ



**బూర్గంపహాడ్, సెప్టెంబర్ 24(ప్రజా జ్యోతి):** గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని తాళ్లగొమ్మూరు గ్రామ పంచాయతీలో గల మహాలక్ష్మమ్మ కాలనీలో టీమ్ త్రిశూల్ యూత్ ఆధ్వర్యంలో గురువారం ఉదయం వినాయక మండపం వద్ద మహిళా భక్తులచే కుంకుమ పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళా భక్తులు సంప్రదాయబద్ధంగా పూజా కార్యక్రమంలో పాల్గొని శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారికి కుంకుమార్చనలు సమర్పించారు.స్వామివారి ఆశీస్సులు పొందుతూ కుటుంబాల్లో ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు,ఐశ్వర్యం,శాంతి సమృద్ధిగా ఉండాలని ప్రార్థించారు.భక్తిశ్రద్ధలతో సాగిన పూజా కార్యక్రమంతో వినాయక మండపం మొత్తం ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది.గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు.టీమ్ త్రిశూల్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన కుంకుమ పూజ కార్యక్రమం భక్తులను ఆకట్టుకుంది. శ్రీ గణేశుని కృపాకటాక్షాలతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో వర్ధిల్లాలని నిర్వాహకులు ఆకాంక్షించారు.

## వర్షాల నేపథ్యంలో అప్రమత్తం

- రోడ్లపై చెట్లు తొలగింపు.. కాల్వలకు పూడికతీత



**దమ్మపేట, సెప్టెంబరు. 24, (ప్రజాజ్యోతి):** తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో దమ్మపేట గ్రామపంచాయతీ అధికారులు, ప్రజాప్రతినిధులు అప్రమత్తమయ్యారు. గ్రామంలో వర్షపు నీరు నిల్వకుండా, ప్రజలకు రాకపోకల్లో ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక పారిశుధ్య చర్యలు చేపట్టారు. సర్పంచ్ పగడాల రమాదేవి సూచనల మేరకు ఉపసర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గురువారం పలు ప్రాంతాల్లో పారిశుధ్య పనులు నిర్వహించారు. జేసీబీ సహాయంతో రోడ్లపై పడిన చెట్లను తొలగించడంతో పాటు కాల్వల్లో పేరుకుపోయిన చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించారు. కాల్వల్లో పూడికతీత పనులు చేపట్టి వర్షపు నీరు సాఫీగా వెళ్లేలా చర్యలు తీసుకున్నారు. తొలగించిన వ్యర్థాలను ట్రాక్టర్లలో డంపింగ్ యార్డుకు తరలించారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. వర్షాల కారణంగా ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. గ్రామంలోని డ్రెయినేజీ వ్యవస్థను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ వర్షపు నీరు నిల్వకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. వర్షాల సమయంలో ఎక్కడైనా చెట్లు లేదా విద్యుత్ స్తంభాలు పడినట్లయితే వెంటనే 9177324267, 9959133861 నంబర్లకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, దారా రాము, గ్రామస్తులు పగడాల రాంబాబు, దారా ప్రసాద్, మిట్టపల్లి సురేష్, గట్ల నాగరాజు, ఎనుములేటి దేవయ్య, చిన్నశెట్టి ముక్తేశ్వరరావు, పటాన్ యాకూబ్ ఖాన్, ముక్కు మనోజ్ కుమార్, పంచాయతీ సిబ్బంది మహాదేవ సాయి, కొప్పర్తి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం జిల్లా భారత రెడ్‌క్రాస్ సొసైటీ ఎన్నికలకు 31 మంది నామినేషన్లు

- చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ ఎన్నికల అధికారిని - సునీత





**కొత్తగూడెం కలెక్టరేట్, సెప్టెంబర్ 24 , (ప్రజా జ్యోతి)** కొత్తగూడెం జిల్లా భారత రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా శాఖకు సంబంధించి ఎన్నికల ప్రక్రియ కొనసాగుతోంది. ఎన్నికల అధికారి చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ జె సునీత పర్యవేక్షణలో నిర్వహిస్తున్న ఎన్నికల నామినేషన్ల వివరాలను ఆమె గురువారం వెల్లడించారు, ఇందులో భాగంగా ఈనెల 24. గురువారం వరకు వరకు మొత్తం 35 మంది అభ్యర్థులకు నామినేషన్ ఫారాలు అందజేయడం జరిగిందన్నారు ,అందులో 31 మంది అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను సమర్పించారనీ,నిర్దేశించిన ఎన్నికల విధి విధానాల ప్రకారం ప్రతి అభ్యర్థి రూ.10,000/- (రూపాయలు పది వేల) నాన్-రిఫండబుల్ డిపాజిట్ చెల్లించి నామినేషన్ దాఖలు చేశారు. ప్రతి నామినేషన్‌కు భారత రెడ్‌క్రాస్ సొసైటీకి చెందిన ఇద్దరు సభ్యులు మద్దతుదారులుగా సంతకాలు చేశారన్నారు, నామినేషన్ల పరిశీలన చెల్లుబాటు అయ్యే నామినేషన్ల జాబితా ప్రచురణ తదితర ఎన్నికల ప్రక్రియలు నిర్దేశించిన షెడ్యూల్ , నియమావళి ప్రకారం నిర్వహించబడతాయన్నారు.

# ఐడిఓసిలో ( డిసిసి) డిఎల్ఆర్ సి సమీక్ష

- బ్యాంకు సేవలను విస్తృతం చేసి ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించాలి
- జిల్లా రెవెన్యూ అధికారిణి పద్మావతి



**కొత్తగూడెం కలెక్టరేట్, సెప్టెంబరు 24 (ప్రజా జ్యోతి )**
కొత్తగూడెం జిల్లాలో బ్యాంకు సేవలను విస్తృతం చేసి ఖాతాదారులకు త్రివేణి సేవలు అందించాలని జిల్లా రెవెన్యూ అధికారిణి (డీ.ఆర్.ఓ) పద్మావతి ఆదేశించారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన మొదటి త్రైమాసిక జిల్లా సంప్రదింపుల కమిటీ (డీసీసీ), జిల్లా స్థాయి సమీక్ష కమిటీ (డీఎల్ఆర్‌సీ)సమావేశం గురువారం ఐడీఓసీ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించారు, ఈ సమావేశానికి డిఆర్ఓ తో పాటు లీడ్ బ్యాంక్ మేనేజర్ రామిరెడ్డి, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) ఎ.జీ.ఎం చిరంజీవి, రీజనల్ మేనేజర్ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ నాగరాజు, వివిధ వా బ్యాంకుల అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ముఖ్యంగా ప్రాధాన్యతా రంగాల రుణాల లక్ష్యాలు, సాధించిన అంశాలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. 2026 జూన్ 30వ తేదీ నాటికి జిల్లాలో మొత్తం ప్రాధాన్యతా రంగంలో రూ. 5702.78 కోట్ల వార్షిక లక్ష్యానికి గాను రూ.1578.08 కోట్లు మంజూరు చేసి 27.67 శాతం నమోదైనట్లు వెల్లడించారు. వ్యవసాయ రంగంలో రూ. 4591.84 కోట్ల లక్ష్యానికి గాను రూ.1148.87 కోట్లు మంజూరు చేసి 25.01 శాతం నమోదైంది. ఇందులో పంట రుణాల కింద రూ.2405.6 కోట్ల లక్ష్యానికి గాను రూ.467.53 కోట్లు (19.44 శాతం), అగ్రి టర్మ్‌లోన్స్ కింద రూ.1,479.1 కోట్ల లక్ష్యానికి గాను రూ.508.87 కోట్లు (34.4 శాతం), అగ్రి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కింద రూ. 44.73 కోట్ల లక్ష్యానికి గాను రూ. 0.65 కోట్లు (1.45 శాతం), అనుబంధ వ్యవసాయ కార్యకలాపాల కింద రూ.663.41 కోట్ల లక్ష్యానికి గాను రూ.171.83 కోట్లు (25.9 శాతం) మంజూరు చేసినట్లు వివరించారు. ఈ క్రమంలో ఎం.ఎస్.ఎం.ఈ రంగంలో రూ.888.98 కోట్ల లక్ష్యానికి గాను రూ.403.1 కోట్లు మంజూరు చేసి 45.34 శాతం నమోదైంది. విద్యా రుణాల కింద రూ.21.4 కోట్ల లక్ష్యానికి గాను రూ.3.44కోట్లు (16.07), గృహ రుణాల కింద రూ.35 కోట్ల లక్ష్యానికి గాను రూ.5.08 కోట్లు (14.51 శాతం) మంజూరు చేసినట్లు తెలిపారు. పీ.ఎం సూర్య ఘర్ పథకంలో రు.7.06 కోట్లు లక్ష్యానికి గాను 6.76 కోట్లు సాధించగా 95.75 శాతం నమోదైందని తెలిపారు. ఇతర విభాగాల్లో రూ.153.5 కోట్ల లక్ష్యానికి గాను రూ.10.82 కోట్లు మంజూరు చేసి 7.05 శాతం నమోదైనట్లు తెలిపారు. జిల్లాలో మూడు పోస్టాఫీస్‌లు వేరే పోస్టాఫీస్ లో విలీనం అవుతున్నాయని తెలిపారు. అదేవిధంగా స్ట్రీట్ వెల్డర్లుకు గతంలో ఇచ్చిన రుణాలను రు.10 వేలు నుంచి రు.15వేలు పెంచి రుణాలను మంజూరు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రాధాన్యతా రంగాలకు రుణాల మంజూరు వేగవంతం చేసి ఖాతాదారులకు నాణ్యమైన సేవలు అందించాలని కోరారు. రైతు రుణాల పంపిణీ అంశంపై బ్యాంకుల వారీగా పంట రుణాల పంపిణీ లక్ష్య సాధన తక్కువగా ఉన్న బ్యాంకుల అధికారులను కారణాలు డీ.ఆర్.ఓ అడిగి తెలుసుకున్నారు. రైతులు తమ రుణాలను సకాలంలో పునరుద్ధరించుకునేలా విస్తృత అవగాహన కల్పించాలని, వ్యవసాయ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రత్యేక శిబిరాలు నిర్వహించాలని బ్యాంకర్లను ఆదేశించారు. రైతు భరోసా, ఆసరా పింఛన్లు తదితర ప్రభుత్వ సంక్షేమ పథకాల కింద లబ్ధిదారుల ఖాతాల్లో జమ అయ్యే నిధులను ఇతర రుణాల బకాయిల పేరుతో నిలుపుదల చేయరాదని బ్యాంకు అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం అందించే సంక్షేమ ప్రయోజనాలు అర్హులైన లబ్ధిదారులకు ఎలాంటి ఆటంకం లేకుండా చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా వ్యవసాయ రంగం, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల (ఎం.ఎస్.ఎం.ఈ) రంగాలకు ప్రాధాన్యతనిస్తూ అర్హులైన రైతులు, యువ పారిశ్రామికవేత్తలకు అవసరమైన రుణ సహకారం అందించాలని డీ.ఆర్.ఓ కోరారు. జిల్లాలో ఉపాధి, ఆర్థికాభివృద్ధికి దోహదపడే విధంగా బ్యాంకులు రుణాల పంపిణీలో మరింత చొరవ చూపాలని సూచించారు. స్వయం సహాయక సంఘాల బ్యాంకు అనుసంధానం, నిరర్థక ఆస్తుల (ఎన్‌పీఏ) తగ్గింపు, ప్రభుత్వ ప్రాయోజిత పథకాలైన పీఎం స్వనిధి, పీఎంఈజీపీ, పీఎం ముద్ర, పీఎం విశ్వకర్మ, పీఎంఎఫ్ఎంఈ, అగ్రికల్చర్ ఇనఫ్రాస్ట్రక్చర్ ఫండ్ (ఏఐఎఫ్) అమలుపై సమీక్ష నిర్వహించారు. అర్హులైన లబ్ధిదారులకు సకాలంలో రుణాలు మంజూరు చేయాలని సంబంధిత అధికారులను డీ. ఆర్.ఓ ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ డీ. ఆర్.డీ. ఏ నీలేష్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, పశుసంవర్ధక శాఖ అధికారి మల్లయ్య, జిల్లా మత్స్యశాఖ కార్యాలయ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజన్స్ డే వారోత్సవాలు ఘనంగా నిర్వహించాలి

- నేటి నుండి అక్టోబర్ 1 వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహించాలి
- జిల్లా రెవెన్యూ అధికారి ఎస్.పద్మావతి



**కొత్తగూడెం కలెక్టరేట్ , సెప్టెంబర్ 24, (ప్రజా జ్యోతి)** అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలో వయోవృద్ధుల పట్ల అవగాహన, సంరక్షణ, గౌరవం ,సంక్షేమం కొరకు ఈనెల 24 నుండి అక్టోబర్ ఒకటి వరకు జిల్లా లో వివిధ కార్యక్రమాలను చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం నేటి నుండి వయోవృద్ధుల సంరక్షణ , సాధికారత వారోత్సవాలు ప్రారంభించడం జరిగిందని జిల్లా సంక్షేమాధికారి లెనినా తెలిపారు, ఇందులో భాగంగా జిల్లా రెవిన్యూ అధికారి ఎస్.పద్మావతి వారోత్సవాల పోస్టర్ ని సీనియర్ సిటిజన్స్ తో కలిసి ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ సీనియర్ సిటిజన్ల సంక్షేమం , సాధికారత వారోత్సవాల పై సంబంధిత శాఖల మధ్య సమన్వయం తో జిల్లాలో ఉన్న వృద్ధాశ్రమాల్లో షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అన్ని పోలీస్ స్టేషన్లలోని గోడలపై కనిపించేలా వయోవృద్ధుల సంక్షేమ చట్టం గురించి బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. 25/09/2026 పి హెచ్ సి , _సి హెచ్ సి బస్తీ దవాఖానాల పరిధిలోని సంబంధిత అధికారులందరూ తమ పరిధిలో వృద్ధుల కోసం ఆరోగ్య శిబిరాలను నిర్వహించాలన్నారు. ఈనెల 26 న జిల్లాలోని ఉన్న 6 వృద్ధాశ్రమాలలో కనీస వసతులు, సౌకర్యాల తనిఖీ, రికార్డుల పరిశీలన, సంబంధిత సి.డి.పి.ఓ.లు, సూపర్వైజర్లు నిర్వహించాలనీ, 28 న సైబర్ మోసాలు, ఓటిపి / యు పి ఐ / బ్యాంకింగ్ భద్రత , డిజిటల్ సేవలు, స్మార్ట్‌ఫోన్ల బాధ్యతాయుత వినియోగంపై అవగాహన, 29 న వయో వృద్ధులను, తాతయ్య-అమ్మమ్మలు / నానమ్మల మధ్య తరాల మధ్య అనుబంధాన్ని పెంపొందించే కార్యక్రమాలను, అన్ని విద్యా సంస్థలలో నిర్వహించాలనీ, 30 న వయో వృద్ధుల కోసం యోగా, ప్రాణాయామం ప్రదర్శన , శారీరక, మానసిక ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాలు, 'వాకథాన్' ర్యాలీ, ప్రతిజ్ఞ కార్యక్రమాలు, 01 న జిల్లా స్థాయి 'అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ' వేడుకలు నిర్వహించాలని ఇందులో వయోవృద్ధులను, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులను సన్మానించడం వంటి కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో శంభు ప్రసాద్, అడిషనల్ డైరెక్టర్ జిల్లా విద్యాశాఖ, ఎర్రమళ్ళ శ్రీనివాసరావు ఉద్యోగ సంఘాల నేత, సీనియర్ సిటిజన్ అసోసియేషన్ సభ్యులు సందీప్, పి.ఎస్.ఎన్.రెడ్డి, జయరాం, వెంకటేశ్వర్లు, బుచ్చయ్య, నాగేశ్వరరావు, సురేష్, అబ్రహం, లక్ష్మయ్య, రామ స్వామి, కార్యాలయ సిబ్బంది వర ప్రసాద్, నరేష్, సీనియర్ సిటిజన్స్ పాల్గొన్నారు.

## గిరిజన బాలికలకు ఇంటర్ ప్రవేశాలు

- 26వ తేదీ వరకు దరఖాస్తుల స్వీకరణ

**దమ్మపేట, సెప్టెంబరు. 24, (ప్రజాజ్యోతి ):** అంకంపాలెంలోని తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ గురుకుల బాలికల జూనియర్ కళాశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాల కోసం గిరిజన విద్యార్థినుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ షేక్ భీజాంబీ తెలిపారు. గిరిజన ప్రాంతాలకు చెందిన అర్హత ఉన్న విద్యార్థినులు ఈ నెల 24 నుంచి 26వ తేదీ వరకు కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం ఎంపీసీ గ్రూపులో 3, సీఈసీలో 7, హెచ్ ఈసీలో 7 సీట్లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. దరఖాస్తు చేసుకునే విద్యార్థినులు అవసరమైన అన్ని ధ్రువపత్రాలతో నిర్ణీత గడువులో కళాశాలకు హాజరు కావాలని పేర్కొన్నారు. ప్రవేశాలకు సంబంధించిన మరిన్ని వివరాల కోసం కళాశాల ప్రిన్సిపల్ షేక్ భీజాంబీ 9490957285ను సంప్రదించాలని సూచించారు.






# మున్సిపాలిటీలో అసలేం జరుగుతుంది

- లైసెన్స్ లేదు.. వాహనం లేదు.. జీపీఎస్ లేదు.. ప్రాసెసింగ్ యూనిట్ లేదు!
- టెండర్ మొత్తం చెల్లించకుండానే కాంట్రాక్టర్‌కు అనుకూలంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు
- అశ్వారావుపేట మున్సిపాలిటీలో అసలు ఏం జరుగుతోంది?

అశ్వరావుపేట ప్రజా జ్యోతి సెప్టెంబర్ 24

అశ్వరావుపేట: మున్సిపాలిటీలో చికెన్ వ్యర్థాల టెండర్ వ్యవహారం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. టెండర్ దక్కించుకున్న వ్యక్తికి ట్రేడ్ లైసెన్స్ లేదని, సొంత వాహనం లేదని, జీపీఎస్ ట్రాకింగ్ సౌకర్యం లేదని, ప్రాసెసింగ్ యూనిట్ కూడా లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా టెండర్‌కు సంబంధించిన నిర్దేశిత మొత్తాన్ని ఇప్పటివరకు పూర్తిగా చెల్లించలేదనే ఆరోపణలు కూడా ఉన్నాయి.టెండర్ ప్రక్రియలో కాంట్రాక్టర్ అర్హతలు, అవసరమైన అనుమతులు, వాహన వివరాలు, వ్యర్థాల నిర్వహణకు సంబంధించిన సదుపాయాలను పరిశీలించాల్సి ఉండగా.. ఇవి లేకపోయినా టెండర్ ఎలా ఖరారైందన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.మరోవైపు, టెండర్ దక్కించుకున్న వ్యక్తిపై వస్తున్న ఆరోపణలపై మున్సిపల్ కమిషనర్ నుంచి స్పష్టమైన వివరణ రావాల్సి ఉంది. అర్హతలు పూర్తి కాలేదని ఆరోపణలు ఉన్నప్పటికీ కాంట్రాక్టర్‌కు అనుకూలంగా ఎందుకు వ్యవహరిస్తున్నారన్న అనుమానాలు స్థానికంగా వ్యక్తమవుతున్నాయి

**చెల్లింపులు పూర్తయ్యాయా?**

టెండర్ మొత్తం ఎంత? డిపాజిట్‌గా ఎంత వసూలు చేశారు? ఒప్పందం ప్రకారం చెల్లించాల్సిన మొత్తం పూర్తిగా చెల్లించారా? చెల్లించకపోతే టెండర్‌ను అమలు చేయడానికి ఏ నిబంధన కింద అనుమతి ఇచ్చారు? అన్నది మున్సిపల్ అధికారులు స్పష్టం చేయాల్సి ఉంది.



**రికార్డులు బయటపెడితే స్పష్టత...**

టెండర్ దరఖాస్తు, అర్హత పత్రాలు, ట్రేడ్ లైసెన్స్, వాహన ఆర్‌సీ, జీపీఎస్ వివరాలు, ప్రాసెసింగ్ యూనిట్‌కు సంబంధించిన అనుమతులు, టెండర్ మొత్తం చెల్లింపు రసీదులు, ఒప్పంద పత్రాలను పరిశీలిస్తే వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

**చెల్లింపులు పూర్తయ్యాయా?**

చెల్లింపులు ఇంతవరకు మునిసిపాలిటీలో డిపాజిట్ చేయలేదని మున్సిపల్ కమిషనరే స్వయంగా నాలుగు రోజుల క్రితం ప్రజా జ్యోతి రిపోర్టర్ కి చెప్పారు ఈ ప్రశ్నలకు మున్సిపల్ యంత్రాంగం స్పష్టమైన సమాధానం ఇవ్వాల్సిన అవసరం ఉంది. టెండర్ వ్యవహారంపై ఉన్నతాధికారులు రికార్డులను పరిశీలించి వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని స్థానికులు కోరుతున్నారు. కమిషనర్ వివరణ అడిగేందుకు చరవాణి ద్వారా ప్రయత్నం చేయగా రెండు రోజుల నుంచి ఆయన అందుబాటులోకి రాలేదు

## మృతుడి కుటుంబానికి గౌతమ్ బుద్ధ సేవా సమితి ఆర్థిక సాయం



**దమ్మపేట,సెప్టెంబరు. 24,(ప్రజాజ్యోతి ):** మండలంలోని మందలపల్లి గ్రామానికి చెందిన రాయల వెంకటేశ్వరరావు మృతి చెందిన విషయం తెలుసుకున్న గౌతమ్ బుద్ధ సేవా సమితి సభ్యులు ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. సమితి సభ్యులు పాలడుగుల అబ్బులు, ఎస్కే అజీమ్, రొయ్యల కుమార్ మృతుడి కుటుంబ సభ్యులను కలిసి సానుభూతి తెలిపారు.అనంతరం దహన సంస్కారాల నిర్వహణకు కుటుంబ సభ్యులకు రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆపద సమయంలో బాధిత కుటుంబాలకు అండగా నిలవడమే తమ సేవా సమితి లక్ష్యమని సభ్యులు తెలిపారు.

## వర్ష బీభత్సం... ఇళ్లలోకి వరదనీరు... గిరిజనుల అవస్థలు

- దెబ్బతిన్న ఇళ్లను పరిశీలించిన సీపీఎం నాయకులు








**దమ్మపేట,సెప్టెంబరు. 24,(ప్రజాజ్యోతి ):** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు దెబ్బతిన్న ఇళ్లను సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు పిట్టల అర్జున్, మురహరి రఘు గురువారం పరిశీలించారు. జమేదార్‌బంజరు, దమ్మపేట, నెమలిపేట, నల్లకుంట గ్రామాల్లో పర్యటించి వర్షాలతో ఇబ్బందులు పడుతున్న బాధిత కుటుంబాలను రామర్శించారు.జమేదార్‌బంజరుకు చెందిన ఘోరం లక్ష్మి రేకుల షెడ్డు, పశువుల కొట్టం గాలికి పూర్తిగా ధ్వంసమైందని పిట్టల అర్జున్ తెలిపారు. మడక ముత్తమ్మ తన కుమారుడిని కోల్పోయి ఇద్దరు మనవళ్లతో రేకుల షెడ్లో ఉంటుండగా, వర్షం, వరదనీటితో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. దమ్మపేట ఎస్టీ హాస్టల్‌లోకి వరదనీరు చేరి గదుల్లో మోకాళ్ల లోతు వరకు నీరు నిలిచిందని, విద్యుత్ ప్రమాదం ఉండటంతో విద్యార్థులను పంచాయతీ కార్యాలయానికి తరలించినట్లు తెలిపారు.నెమలిపేట, నల్లకుంట గ్రామాల్లో పాత కాలనీ ఇళ్లు వర్షాలకు కురుస్తుండటంతో గిరిజనులు వరండాల్లో తలదాచుకుంటున్నారని పేర్కొన్నారు. జంగాలబజారులో ఇళ్ల స్థలాలు లేక అద్దె భూముల్లో తాత్కాలిక నివాసాలు ఏర్పాటు చేసుకున్న పేదల ఇళ్లలోకి వరదనీరు చేరిందన్నారు. నెమలిపేట కిందిబజారులో రహదారులు బురదమయంగా మారి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.వర్షాలతో దెబ్బతిన్న ఇళ్ల స్థానంలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని, ఎస్టీ హాస్టల్‌కు నూతన భవనం నిర్మించాలని, సీసీ రోడ్లు మంజూరు చేయాలని, ఇళ్ల స్థలాలు లేని పేదలకు స్థలాలు కేటాయించాలని కోరారు. దోమలు, ఈగల వ్యాప్తిని అరికట్టేందుకు వెంటనే పారిశుధ్య చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కవులూరి రామకృష్ణ, శశిరేఖ తదితరులు పాల్గొన్నారు.

## అంబులెన్సుల నిర్వహణపై అధికారుల పరిశీలన

- రికార్డులు, ఔషధాలు, పరికరాల పనితీరుపై పరిశీలన



**అన్నపురెడ్డిపల్లి, సెప్టెంబర్ 24, (ప్రజా జ్యోతి ):** అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రం లో గల 108, 102 అంబులెన్సులను ఉమ్మడి ఖమ్మం జిల్లా కార్యక్రమ నిర్వాహకుడు షేక్ నజీరుద్దీన్ నేతృత్వంలో రాష్ట్ర ప్రధాన కార్యాలయం నుంచి వచ్చిన నాణ్యత నియంత్రణ అధికారి ఫకీర్ దాస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంబులెన్సుల్లోని పలు రికార్డులను పరిశీలించారు. ఔషధాల గడువు తేదీలను తనిఖీ చేయడంతో పాటు అత్యవసర వైద్య పరికరాల పనితీరును పరిశీలించారు. అంబులెన్సులను ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచాలని, ఔషధాలు, పరికరాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమన్వయకర్త మనోహర్, 108 సిబ్బంది ఈఎంటీ కే. కళాధర్, పైలట్ పి. రాజా, 102 కెప్టెన్ సాయి పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణతో ఉద్యోగాలు

- భద్రాచలంలో 45 రోజుల పాటు ఉచిత శిక్షణ
- శిక్షణ సమయంలో ఉచిత వసతి, భోజనం



**అన్నపురెడ్డిపల్లి, సెప్టెంబర్ 24, (ప్రజా జ్యోతి ):** ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఐటీసీ, ప్రథమ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భద్రాచలంలో 45 రోజుల పాటు ఉచిత ఉద్యోగ శిక్షణ అందించి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు జిల్లా సమన్వయకర్త ఎన్. వెంకట్రావు తెలిపారు. పురుషులకు విద్యుత్, సౌర విద్యుత్ రంగాల్లో, మహిళలకు అందాల సంరక్షణ, హోటల్ నిర్వహణ రంగాల్లో ఉచిత శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. శిక్షణ సమయంలో ఉచిత వసతి, భోజన సౌకర్యం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. 18 నుంచి 35 సంవత్సరాల వయసు కలిగి 8, 9, 10, ఇంటర్మీడియట్, ఐటీఐ, డిగ్రీ, డిప్లొమా చదివిన అన్ని కులాల వారు అర్హులని తెలిపారు. ప్రవేశాలు ప్రారంభమైనందున ఆసక్తి గల నిరుద్యోగ అభ్యర్థులు 9177641543 నంబర్‌కు సంప్రదించాలని కోరారు. ఈ ఉచిత శిక్షణతో పాటు ఉద్యోగ అవకాశాలను నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

## సుడిగాలికి నిరాశ్రయులైన వారిని వెంటనే ఆదుకోవాలి

- 11 ఇళ్ల పైకప్పులు ఎగిరిపోయాయి
- 12 విద్యుత్ స్తంభాలు నేలకూలాయి
- నాలుగు గ్రామాలు అంధకారంలోకి
- బాధితులకు పునరావాసం కల్పించాలి: సీపీఎం







**పాల్వంచ, సెప్టెంబర్ 24, ప్రజాజ్యోతి:** తుఫాను ప్రభావంతో వచ్చిన సుడిగాలికి ఇళ్లు, విద్యుత్ స్తంభాలు, చెట్లు నేలకూలి నిరాశ్రయులైన ప్రజలను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని దంతలబోర ఎస్సీ కాలనీలో సుడిగాలి కారణంగా నష్టపోయిన ప్రాంతాలను సీపీఎం బృందం సందర్శించింది. బాధిత కుటుంబాలను పరామర్శించి వారికి ధైర్యం కల్పించింది. అన్నవరపు సత్యనారాయణ మాట్లాడుతూ.. మొరంపల్లి బంజర నుంచి సోంపల్లి మీదుగా దంతలబోర ఎస్సీ కాలనీ వరకు సుడిగాలి తీవ్ర ప్రభావం చూపిందన్నారు. సుమారు 12 విద్యుత్ స్తంభాలు, వైర్లు తెగిపోయి నేలకూలగా, నాలుగు డీబీలు దెబ్బతిన్నాయని తెలిపారు. మామిడి, టేకు తదితర చెట్లు నేలమట్టం కావడంతో పాటు జామాయిల్ తోటలు కూడా దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. సుడిగాలి ధాటికి 11 ఇళ్ల పైకప్పులు ఎగిరిపోయి, బాధిత కుటుంబాలు వర్షంలో తడుస్తూ జీవించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. వెంటనే పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి బాధితులను అక్కడికి తరలించాలని ప్రభుత్వాన్ని కోరారు. పైకప్పులు దెబ్బతిన్న ఇళ్లకు యుద్ధప్రాతిపదికన రేకులు అందించి, ఇళ్లను పునర్నిర్మించేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. విద్యుత్ స్తంభాలు నేలకూలడంతో నాలుగు గ్రామాలు అంధకారంలోకి వెళ్లాయని తెలిపారు. విద్యుత్ సరఫరాను వెంటనే పునరుద్ధరించడంతో పాటు, రెవెన్యూ, విద్యుత్, పంచాయతీరాజ్ శాఖల అధికారులు సమన్వయంతో క్షేత్రస్థాయిలో పర్యటించి నష్టాన్ని అంచనా వేయాలని కోరారు. మామిడి, జామాయిల్ తదితర తోటలకు జరిగిన నష్టాన్ని అధికారులు పరిశీలించి పంట నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని సత్యనారాయణ డిమాండ్ చేశారు. ప్రజలకు తక్షణ సహాయం అందించేందుకు ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కొండపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి పాకాల వెంకటరావు, నాయకులు తంబల శ్రీనివాసరావు, రాంబాబు, వర్మ, రవి తదితరులు పాల్గొన్నారు.

## కేటీపీఎస్ వద్ద జరిగిన బిఆర్ఎస్ ధర్నా లో కార్పొరేటర్ సింధు తపస్వి కి గాయాలు



కొత్తగూడెం కలెక్టరేట్ ,సెప్టెంబర్ 24 ,(ప్రజా జ్యోతి) స్థానిక కేటీపీఎస్ కర్మాగారం ప్రధాన గేటు ఎదుట బి ఆర్ ఎస్ నేతలు గురువారం నిర్వహించిన ధర్నా లో బిఆర్ఎస్ కార్పొరేటర్ కాలేరు సింధు తపస్సుకి గాయాల య్యాయి, ధర్నా కార్యక్రమంలో భాగంగా రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర ,మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీత మహాలక్ష్మి, పలువురు నాయకులను కేటిపిఎస్ కర్మాగారం లోపలికి కేటీపీఎస్ యాజమాన్యం అనుమతించకపోవడంతో బి ఆర్ ఎస్ నేతలు, పోలీసుల మధ్య వాగ్వాదం, ఉద్రిక్తత జరుగుతున్న క్రమంలో సింధు తపస్వికి గాయాలయ్యాయి, ధర్నా అనంతరం సింధుని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు, ఈ సందర్భంగా సింధు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందన్నారు, 2029 లో జరిగే ఎన్నికలలో తెలంగాణ లో బి ఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడడం ఖాయమన్నారు, మాజీ సీఎం కేసీఆర్ ఆదేశానుసారం కేటీపీఎస్ కర్మాగారం గేటు ఎదుట శాంతియుతంగా ఆందోళన చేస్తుంటే తమ నేతలను అడ్డుకోవడం ఎంతవరకు సమం జసమని ప్రశ్నించారు,

# కేటీపీఎస్ గేట్ ఎదుట బిఆర్ఎస్ నేతల ధర్నా





- ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో దద్దరిల్లిన కేటీపీఎస్ ప్రాంగణం
- కర్మాగారంలోకి బి ఆర్ ఎస్ నేతలను అనుమతించకపోవడంతో పోలీసులు నేతల మధ్య వాగ్వాదం _ ఉద్రిక్తత
- విద్యుత్ ఉత్పత్తి తగ్గుదల_ నాసిరకం బొగ్గుపై మండిపడ్డ
- రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర

కొత్తగూడెం కలెక్టరేట్, సెప్టెంబర్ 24 ,(ప్రజాజ్యోతి) రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి ,బొగ్గు సరఫరాపై నిజ నిజాలు తేల్చేందుకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో భాగంగా గురువారం పాల్వంచ కే టి పిఎస్ కర్మాగారం ఎదుట భారీ ధర్నా నిర్వహించారు , ధర్నా అనంతరం కర్మాగారం లోకి వెళ్లేందుకు ప్రయత్నించిన నేతలను పోలీసులు తొలుత అడ్డుకోవడంతో కొద్దిసేపు ఉద్రిక్తత నెలకొంది ,ఈ సందర్భంగా పోలీసులకు బి ఆర్ఎస్ నాయకులకు మధ్య వాగ్వాదం తోపులాట చోటుచేసుకుంది, అటిఆర్ఎ బి ఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేత రాజ్య సభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర ,మాజీ మంత్రి వనమా వెంకటేశ్వర రావు, మాజీ ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వర రావు లను ప్లాంట్ లోకి అనుమతించారు, అనంతరం ఎంపీ వద్దిరాజు విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తిని ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా తగ్గిస్తుందని ఆరోపించారు, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్ కోతలు పెరిగాయని విమర్శించారు, సింగరేణి నుంచి ప్లాంటుకు రావలసిన బకాయిలు చెల్లించకపోవడంతో సకాలంలో నాణ్యమైన బొగ్గు అందకపోవడం వల్లే విద్యుత్ ఉత్పత్తి తగ్గిందని అన్నారు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో 24 గంటల ఉచిత విద్యుత్ అందించామని, ప్రస్తుతం రాష్ట్రంలో విద్యుత్ కోతలతో రైతులు, వ్యాపారులు, పరిశ్రమలు వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు విద్యుత్తు ఉంటే నీళ్లు , నీళ్లు ఉంటే పంటలు పండుతాయని పేర్కొంటూ ప్రభుత్వం విద్యుత్ రంగంపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు, కేసీఆర్ పరిపాలనలో కాలేశ్వరం ప్రాజెక్టు ద్వారా నీటిని ఎత్తిపోసి సాగునీటి రంగానికి ఊతఊతమిచ్చాయని, యాదాద్రి పవర్ ప్లాంట్ వంటి ప్రాజెక్టులను నిర్మించామని తెలిపారు, ప్రస్తుత ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని దెబ్బతీస్తుందని విమర్శించారు, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, నిరుద్యోగులకు ఉద్యోగాలు, విద్యార్థుల సమస్యల పరిష్కారం వంటి ఎన్నికల హామీల అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు, తెలంగాణ ప్రయోజనాలను దెబ్బతీసే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తుందని విమర్శించారు, విద్యుత్ ఉత్పత్తి తగ్గడానికి గల కారణాలు బొగ్గు సరఫరా పరిస్థితి పై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు, అనంతరం మాజీ మంత్రి వనమా వెంకటేశ్వర రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ హయాంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగిందన్నారు, ముఖ్యంగా విద్యుత్ కర్మకారాలను నెలకొల్పి నిరంతరాయంగా విద్యుత్తును అందించిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు, వెలుగులతో విరాజిల్లుతున్న తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చీకట్లోకి నెట్టి వేయబడిందని అన్నారు ,ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన పలువురు బి ఆర్ ఎస్ నాయకులు, బి ఆర్ ఎస్ కార్పొరేటర్లు పాల్గొన్నారు

# బ్రతికి ఉన్న మనిషినే చంపేశారా!

**ఇల్లందు, సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి):** బ్రతికి ఉన్న వ్యక్తిని అధికారిక రికార్డుల్లో చనిపోయినట్లు చూపించి.. అతని ఆస్తిని మరొకరి పేరుపైకి మార్చేశారనే ఆరోపణలు ఇల్లందులో కలకలం రేపుతున్నాయి. కేవలం రూ.3 లక్షలు అప్పుగా ఇచ్చిన వ్యవహారం చివరకు ఇంటి యాజమాన్య హక్కుల మార్పు వరకు వెళ్లిందని బాధితుడు ఆరోపిస్తున్నాడు. ఇంటి యజమాని, అతని భార్య పేర్లతో నకిలీ మరణ దృవపత్రాలు సృష్టించడం, వాటి ఆధారంగా ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ పొందడం, అనంతరం ఆస్తిని రిజిస్ట్రేషన్ చేయడం, మున్సిపల్ రికార్డుల్లో మ్యూటేషన్ చేయించుకోవడం వంటి పరిణామాలు చోటుచేసుకున్నట్లు బాధితుడు పేర్కొంటున్నాడు. ఇల్లందు మున్సిపల్ పరిధిలోని ఏడవ వార్డులో 1-5-159/1 ఇంటిలో నివాసం ఉంటున్న బొల్లం రాములు బ్రతికి ఉన్నప్పటికీ చనిపోయినట్లు ఫేక్ డెత్ సర్టిఫికెట్లను సృష్టించి అతని పేరుపై ఉన్న ఇంటినే కాజేసిన ఉదంతం ఇది. గత కొన్ని నెలల క్రితం ఇంటి పన్ను చెల్లించేందుకు మున్సిపల్ కార్యాలయం నాకు వెళ్లిన బొల్లం రాములుకి నిరాశ ఎదురైంది. అసలు నీ పేరుపై ఇల్లు లేదని, అలాంటప్పుడు ఇంటి పన్ను ఎలా చెల్లిస్తున్నారని మున్సిపల్ శాఖ వారు చెప్పడంతో షాక్ కు గురవడం ఆయన వంతు అయింది. అవసరాల కోసం అప్పుగా డబ్బులు తీసుకుంటే, వాటిని చెల్లించే క్రమంలో కొంత జాప్యం జరిగినప్పటికీ తాను బ్రతికే ఉన్నప్పటికీ చనిపోయినట్లు ఫేక్ డెత్ సర్టిఫికెట్లను సృష్టించి తన ఇంటిని కాజేయాలని కుట్ర పన్నడం ఏమిటని బాధితుడు బొల్లం రాములు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాస్తవానికి బాధితుడు బొల్లం రాములుకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నప్పటికీ, మున్సిపల్ పరిధిలోని ఆరవ వార్డుకు చెందిన ఒకరు తానే బొల్లం రాములు ఒక గానొక కుమార్తెనని ఆమ్యాన్యాలు ముట్ట జెప్పి ఫేక్ డెత్ సర్టిఫికెట్లను సృష్టించి గుట్టు చప్పుడు కాకుండా తన ఇంటిని సదరు మహిళ పేరుపై మార్చుకున్నట్లు తెలుస్తుంది. తనకు జరిగిన ఈ వ్యవహారంపై జిల్లా ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపి, బాధ్యులు, పరోక్షంగా సహకరించిన వారు, పలు శాఖల అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

**రూ.3 లక్షల అప్పు.. ఇంటిపై కన్ను?**

బాధితుడి కథనం ప్రకారం..తన అవసరాల నిమిత్తం ఓ వ్యక్తి వద్ద నుంచి సుమారు రూ.3 లక్షలు అప్పుగా తీసుకున్నట్లు తెలిపారు. అప్పు వ్యవహారం పరిష్కరించాల్సి ఉండగా, అదే ఇంటిని ఇతరుల పేరుపైకి మార్చే ప్రయత్నం జరిగిందని బాధితుడు ఆరోపిస్తున్నారు. అప్పు ఇచ్చిన వ్యక్తి లేదా సంబంధిత వ్యక్తుల ప్రమేయంతోనే ఈ వ్యవహారం నడిచిందా? లేక మరెవరైనా మధ్యవర్తులు, దళారులు ఇందులో పాత్ర పోషించారా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**బ్రతికే ఉన్నా.. రికార్డుల్లో మాత్రం మృతి!**

ఈ వ్యవహారంలో అత్యంత తీవ్రమైన ఆరోపణ ఇంటి యజమాని, అతని భార్య పేర్లతో నకిలీ డెత్ సర్టిఫికెట్లు సృష్టించారన్నదేన్నది పట్టణంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. జీవించి ఉన్న వ్యక్తిని ప్రభుత్వ రికార్డుల్లో మరణించినట్లు చూపించేందుకు మరణ ధ్రువపత్రం ఎలా జారీ అయింది? దానికి దరఖాస్తు ఎవరు చేశారు? ఏ ఆధారాలు సమర్పించారు? వాటిని పరిశీలించిన అధికారులు ఎవరు? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ ఎలా వచ్చింది?**

డెత్ సర్టిఫికెట్ల ఆధారంగా కుటుంబ సభ్యుల వివరాలతో ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ పొందినట్లు బాధితుడు ఆరోపిస్తున్నాడు. అసలు సంబంధిత వ్యక్తులు జీవించి ఉన్నప్పుడు.. వారి మరణాన్ని ఆధారంగా చేసుకుని కుటుంబ సభ్యుల దృవపత్రం ఎలా జారీ అయిందనేది కీలక ప్రశ్నగా మారింది. ఈ సర్టిఫికెట్ కోసం సమర్పించిన పత్రాలు, విచారణ ప్రక్రియ, దృవీకరణ చేసిన అధికారులు, సాక్ష్యాలు తదితర అంశాలపై సమగ్ర విచారణ జరగాల్సిన అవసరం ఉందని బాధితుడు కోరుతున్నాడు.

**దర్జాగా రిజిస్ట్రేషన్.. ఆపై మ్యూటేషన్**

నకిలీ పత్రాలతోనే ఆస్తి రిజిస్ట్రేషన్ జరిగినట్లు బాధితుడు ఆరోపించారు. అనంతరం మున్సిపల్ రికార్డుల్లో మ్యూటేషన్ కూడా చేయించుకున్నట్లు పేర్కొంటున్నాడు. ఒక ఆస్తికి సంబంధించిన యాజమాన్య మార్పులో పలు దశల్లో దృవీకరణ ప్రక్రియ ఉంటుందని, అలాంటప్పుడు నకిలీ పత్రాలు ఉంటే అవి గుర్తించకుండా రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ ఎలా జరిగాయనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

**ఇంటి పన్ను చెల్లించేందుకు వెళ్లడంతో వెలుగులోకి..**

ఈ వ్యవహారం ఇటీవల ఇంటి పన్ను చెల్లించేందుకు వెళ్లిన సమయంలో బయటపడినట్లు బాధితుడు తెలిపారు. తన ఇంటికి సంబంధించిన పన్ను వివరాలు పరిశీలించగా.. రికార్డుల్లో యాజమాన్యానికి సంబంధించి మార్పులు జరిగిన విషయం తెలిసిందని పేర్కొన్నారు. దీంతో సంబంధిత కార్యాలయాల్లో వివరాలు ఆరా తీయగా, తనకు తెలియకుండానే పలు పత్రాలు తయారై, రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ జరిగినట్లు గుర్తించినట్లు తెలిపారు.

**ఫేక్ సర్టిఫికెట్లపై అధికారి అటెస్టేషన్?**

ఈ వ్యవహారంలో మరో కీలక ఆరోపణగా ఓ శాఖకు చెందిన అధికారి నకిలీగా పేర్కొంటున్న సర్టిఫికెట్లపై అటెస్టేషన్ చేసినట్లు బాధితుడు పేర్కొంటున్నాడు. అసలు ఆ పత్రాలు ఏ కార్యాలయం నుంచి వచ్చాయి? వాటి అసలుదనం పరిశీలించారా? అటెస్టేషన్ చేసే సమయంలో సంబంధిత రికార్డులను పరిశీలించారా? అనే అంశాలపై కూడా విచారణ జరగాలని బాధితుడు డిమాండ్ చేస్తున్నారు.

**సూత్రధారులు ఎవరు.. పాత్రధారులు ఎవరు?**

ఇంతటి వ్యవహారం ఒకరిద్దరితో సాధ్యమయ్యే పరిస్థితి కాదని బాధితుడు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. నకిలీ డెత్ సర్టిఫికెట్లు ఎవరు తయారు చేశారు? ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ కోసం ఎవరు దరఖాస్తు చేశారు? దానిని ఎవరు జారీ చేశారు? రిజిస్ట్రేషన్ సమయంలో పత్రాలను ఎవరు సమర్పించారు? మ్యూటేషన్ ప్రక్రియలో ఎవరు సహకరించారు? ఫేక్ సర్టిఫికెట్లపై అటెస్టేషన్ చేసిన అధికారి ఎవరు? అనే ప్రశ్నలకు సమాధానాలు తేలాల్సి ఉంది.

**అధికారుల నిర్లక్ష్యమా.. లేక సహకారమా?**

ఒక వ్యక్తి ఆస్తికి సంబంధించిన పత్రాలు ఇంత సులభంగా మారిపోయినట్లయితే సంబంధిత శాఖల్లో పనిచేసిన అధికారులు, సిబ్బంది పాత్రపై కూడా విచారణ జరపాల్సిన అవసరం ఉందని బాధితుడు పేర్కొంటున్నారు. ఇది కేవలం వ్యక్తుల మధ్య వివాదంగా కాకుండా.. ప్రభుత్వ రికార్డుల్లో నకిలీ పత్రాలు చొరబడిన అంశంగా చూడాలని కోరుతున్నారు.

**బాధితుడికి న్యాయం జరిగేనా?**

తనకు తెలియకుండా తన ఆస్తికి సంబంధించిన పత్రాలను మార్చి, ఇతరుల పేరుపై రిజిస్ట్రేషన్ చేసి, మ్యూటేషన్ చేయడంపై బాధితుడు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. “నేను బ్రతికే ఉన్నాను.. నా పేరుతో నకిలీ మరణ ధ్రువపత్రాలు ఎలా వచ్చాయి? నా ఇంటి యాజమాన్యం ఎలా మారింది?” అంటూ ప్రశ్నిస్తున్నాడు. సంబంధిత రికార్డులన్నింటినీ పరిశీలించి, నకిలీ పత్రాలు సృష్టించిన వారిపై, వాటిని ఉపయోగించిన వారిపై, ప్రక్రియలో సహకరించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బాధితుడు బొల్లం రాములు డిమాండ్ చేస్తున్నాడు.

**ఉన్నతాధికారులు విచారణ చేపట్టేనా?**

ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను నిగ్గు తేల్చాలని బాధితుడు కోరుతున్నారు. మరణ దృవపత్రాల నుంచి ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్, రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ వరకు ప్రతి దశలోని రికార్డులను పరిశీలించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. సంబంధిత శాఖల అధికారుల పాత్రపైనా విచారణ జరిపి, తప్పిదం లేదా అక్రమ సహకారం రుజువైతే బాధ్యులపై శాఖాపరమైన, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. నకిలీ పత్రాల వ్యవహారంపై సమగ్ర విచారణ జరిగితేనే అసలు సూత్రధారులు, పాత్రధారులు ఎవరో వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. బాధితుడి ఆరోపణల్లో వాస్తవం ఎంత? పత్రాలు ఎలా సృష్టించబడ్డాయి? ఏ దశలో ఎవరి ప్రమేయం ఉంది? అన్నది అధికారిక విచారణలో తేలాల్సి ఉంది.

# పాములేరు వాగుపై రూ.5 కోట్లతో కొత్త వంతెన

- కూలిన వంతెన పరిశీలించిన ఎమ్మెల్యే జారే
- ప్రత్యామ్నాయ మార్గాలకు ఆదేశం





**ములకలపల్లి సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి):** మండలంలోని కంపగూడెం శివారులో పాములేరు వాగుపై కూలిన వంతెనను అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ గురువారం పరిశీలించారు. వంతెన కూలడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడిన నేపథ్యంలో ప్రజలు, వాహనదారులకు ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ మార్గాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. పాములేరు వాగుపై రూ.5 కోట్లతో నూతన వంతెన నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం ఎంపీడీవో సత్యనారాయణ, ఆర్ అండ్ బీ డీఈ విశ్వనాథ్, ఎస్ఐ మధుప్రసాద్, విద్యుత్ శాఖ ఏఈ నరేష్ కుమార్ లతో సమీక్షించారు. పాల్వంచ వైపు వెళ్లే భారీ వాహనాలను సత్తుపల్లి మీదుగా, కార్లు, ద్విచక్ర వాహనాలను మాదారం–అన్నపురెడ్డిపల్లి–బుగ్గపాడు మీదుగా దమ్మపేటకు మళ్లించాలని సూచించారు. దమ్మపేట నుంచి వచ్చే వాహనాలను కంపగూడెం అడ్డరోడ్డు–తిమ్మంపేట–బూర్గంపాడు మీదుగా పాల్వంచకు మళ్లించాలని ఆదేశించారు. రవాణా పునరుద్ధరణ వరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జహీర్, మాజీ జెడ్పీటీసీ బత్తుల అంజి, మాజీ సర్పంచ్ కారం సుధీర్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు పాలకుర్తి సుమిత్, సురభి రాజేష్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఎంపీడీవో రాజేశ్వరి

- అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లవద్దు
- వరద ప్రవాహాలు, విద్యుత్ ప్రమాదాలపై జాగ్రత్త అవసరం




**అన్నపురెడ్డిపల్లి, సెప్టెంబర్ 24, (ప్రజా జ్యోతి):** భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అన్నపురెడ్డిపల్లి మండలంలోని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో డి. రాజేశ్వరి సూచించారు. అత్యవసర పరిస్థితి ఉంటే తప్ప బయటకు వెళ్లకుండా ఇంట్లోనే సురక్షితంగా ఉండాలని తెలిపారు. వరద నీరు ప్రవహించే వాగులు, వంకలు, కాలువలు, చెరువులు, కుంటలు, లోతట్టు ప్రాంతాల వైపు వెళ్లవద్దని సూచించారు. రోడ్లపై నీరు ప్రవహిస్తున్నప్పుడు వాహనాలతో దాటేందుకు ప్రయత్నించవద్దని హెచ్చరించారు. విద్యుత్ స్తంభాలు, తెగిపోయిన విద్యుత్ తీగలు, ట్రాన్స్‌ఫార్మర్లకు దూరంగా ఉండాలని, తడిగా ఉన్న విద్యుత్ పరికరాలను తాకవద్దని తెలిపారు.ఇంటి పరిసరాల్లో నీరు నిలిచినట్లయితే పిల్లలు, వృద్ధులు అటువైపు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పాత భవనాలు, శిథిలావస్థలో ఉన్న గోడలు, చెట్ల కింద నిలబడవద్దని తెలిపారు. అవసరమైన తాగునీరు, మందులు, టార్చ్, మొబైల్ ఫోన్, విద్యుత్ నిల్వ పరికరాలు, ఇతర అత్యవసర వస్తువులను సిద్ధంగా ఉంచుకోవాలని కోరారు. వర్షాల సమయంలో పుకార్లను నమ్మకుండా అధికారిక సమాచారాన్ని మాత్రమే విశ్వసించాలని, అత్యవసర పరిస్థితుల్లో అధికారులు, పోలీసులు, విపత్తు నిర్వహణ సిబ్బంది సూచనలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. పరిసరాల్లో ఎవరైనా అత్యవసర పరిస్థితిలో ఉంటే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని ఎంపీడీవో డి. రాజేశ్వరి కోరారు.

# నేలకొరిగిన భారీ చింతచెట్టు

- షెడ్డు పై పడటంతో తప్పిన పెను ప్రమాదం
- ఐటీసీ యాజమాన్యం నిర్లక్ష్యంపై స్థానికుల ఆగ్రహం





**భద్రాచలం, సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి):** భద్రాచలం పట్టణంలోని సుభాష్ నగర్ కాలనీకి ఆనుకుని ఉన్న ఐటీసీ క్వార్టర్స్‌లో ప్రమాదభరితంగా మారిన భారీ చింత చెట్టు గురువారం నేలకొరిగింది. క్వార్టర్స్ గోడకు సమీపంలో ఉన్న రేకుల షెడ్డు పై చెట్టు పడటంతో షెడ్డు ధ్వంసమై, పెను ప్రమాదం తప్పింది. ఆ స మయంలో ఎవరూ అక్కడ లేకపోవడంతో ప్రాణనష్టం సంభవించ లేదు.ప్రమాదకరంగా మారిన చెట్టును తొలగించాలని స్థానికులు ఐటీసీ యాజమాన్యానికి పలుమార్లు సమాచారం ఇచ్చినప్పటికీ పట్టించుకోలేదని ఆరోపిస్తున్నారు. నా మమాత్రంగా కొన్ని చెట్టుకొమ్మలను మాత్రమే తొలగించి చేతులు దులుపుకున్నారని మండిపడుతున్నారు. చెట్టును పూర్తిగా తొలగించాలని గురువారం ఉదయం సైతం ఐటీసీ ప్రతినిధులను ప్రత్యేకంగా కలిసి కోరినా స్పందించలేదని స్థానికులు తెలిపారు.రేకుల షెడ్డు కూలి ఎవరైనా ప్రాణాలు కోల్పోయి ఉం టే బాధ్యత ఎవరిది? అంటూ స్థానికులు ఐటీసీ యాజమాన్యాన్ని ప్రశ్నిస్తున్నా రు. ముందస్తు సమాచారం ఇచ్చినా నిర్లక్ష్యం వహించడం వల్లే ప్రమాదం జరిగింద ని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రమాదంలో నష్టపోయిన కుటుంబానికి ఐటీసీ యాజమాన్యం నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.విషయం తె లు సుకున్న స్థానిక వార్డు మెంబర్ కావూరు గోపి సంఘటనా స్థలానికి చేరుకుని బాధితులను పరామర్శించారు. ప్రమాదకరంగా ఉన్న చెట్లు, నిర్మాణాల విషయంలో ముందస్తు చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం చేయడం ఎంతటి ప్రమాదానికి దారితీస్తుందో ఈ ఘటన మరోసారి స్పష్టం చేసిందని స్థానికులు పేర్కొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల కష్టం వెలకట్టలేనిది

- వర్షం.. వరద నీరు.. పేరుకుపోయిన చెత్త మధ్య నిరంతర శ్రమ
- పారిశుధ్య పరిరక్షణలో కీలకంగా నిలుస్తున్న పారిశుధ్య కార్మికులు

**అశ్వాపురం, సెప్టెంబర్ 24: ప్రజా జ్యోతి** వర్షాకాలం వచ్చిందంటే గ్రామాల్లో పారిశుధ్య సమస్యలు మరింత పెరుగుతాయి. ఎక్కడికక్కడ కాల్వల్లో చెత్త పేరుకుపోవడం, రోడ్లపై వ్యర్థాలు కొట్టుకురావడం, మురుగునీరు నిలిచిపోవడం వంటి సమస్యలు సాధారణంగా కనిపిస్తుంటాయి. ఇలాంటి పరిస్థితుల్లో గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులు మాత్రం తమకు అప్పగించిన బాధ్యతలను నిరంతరం నిర్వర్తిస్తూ ప్రజలకు సేవలందిస్తున్నారు.వర్షాలు కురుస్తున్న సమయంలోనూ వెనకడుగు వేయకుండా కాల్వల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగిస్తూ, రోడ్లపై పడిన వ్యర్థాలను ఎప్పటికప్పుడు సేకరించి తరలిస్తున్నారు. మురుగునీరు సాఫీగా వెళ్లేలా కాల్వలను శుభ్రం చేయడంతో పాటు గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేస్తున్నారు. వర్షం, ఎండ అనే తేడా లేకుండా ప్రజల ఆరోగ్యం, పారిశుధ్యం కోసం పనిచేస్తున్న వారి సేవలు అభినందనీయం.ప్రజలు రోడ్లపై, కాల్వల్లో చెత్త వేయడం వల్ల కార్మికులపై అదనపు పనిభారం పడుతోంది. ఒకవైపు వర్షాలతో చెత్త పేరుకుపోతుండగా, మరోవైపు ప్రజలు ఎక్కడపడితే అక్కడ వ్యర్థాలు వేయడంతో పారిశుధ్య నిర్వహణ మరింత సవాలుగా మారుతోంది. అయినప్పటికీ కార్మికులు నిరంతరం చెత్తను తొలగిస్తూ తమ విధులను నిర్వర్తిస్తున్నారు.గ్రామంలో పారిశుధ్యం సక్రమంగా ఉంటేనే ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం అందుతుంది. ఈ విషయంలో పారిశుధ్య కార్మికుల పాత్ర ఎంతో కీలకం. వారు ప్రతిరోజూ చేస్తున్న శ్రమ బయటకు పెద్దగా కనిపించకపోయినా, గ్రామ పరిశుభ్రత వెనుక వారి కష్టం ఎంతో ఉంది. ప్రజలు వారి సేవలను గుర్తించి సహకరించాల్సిన అవసరం ఉంది.కాల్వల్లో చెత్త వేయకుండా, రోడ్లపై వ్యర్థాలను పడేయకుండా ప్రజలు బాధ్యతగా వ్యవహరిస్తే గ్రామాన్ని మరింత పరిశుభ్రంగా ఉంచడం సాధ్యమవుతుంది. పంచాయతీ అధికారులు కూడా పారిశుధ్య కార్మికులకు అవసరమైన పరికరాలు, రక్షణ సామగ్రి అందించి వారి పనికి మరింత ప్రోత్సాహం కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.ప్రజల ఆరోగ్యం కోసం నిత్యం శ్రమిస్తున్న గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికుల కష్టం నిజంగా వెలకట్టలేనిదని స్థానికులు పేర్కొంటున్నారు. వారి సేవలను గుర్తించి అభినందించడంతో పాటు గ్రామ పారిశుధ్య పరిరక్షణలో ప్రజలు కూడా భాగస్వాములు కావాల్సిన అవసరం ఉంది.




# ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలి: మాజీ ఎమ్మెల్యే మెచ్చా





**ములకలపల్లి సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి):** మండలంలోని రాజుపేట వద్ద పాములేరు వాగుపై వంతెన కూలిన ఘటనపై అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి మెచ్చా నాగేశ్వరరావు స్పందించారు. గురువారం కూలిపోయిన వంతెనను పరిశీలించారు. అనంతరం సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో మాట్లాడి ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా తక్షణమే ప్రత్యామ్నాయ మార్గాలను ఏర్పాటు చేయాలని సూచించారు. కంపగూడెం, మాధారం వైపు ఉన్న ప్రత్యామ్నాయ మార్గాలు అధ్వానంగా ఉన్నందున వాటికి వెంటనే మరమ్మతులు చేపట్టి రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. కూలిన వంతెన స్థానంలో శాశ్వత పరిష్కారం కోసం అవసరమైన చర్యలను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు మోరంపూడి అప్పారావు, శనగపాటి సీతారాములు, బండి కొమరయ్య, పుష్పాల చందర్ రావు, కొండవీటి చంద్రశేఖర్, సునీల్, సున్నం బాబూరావు, పుష్పాల హనుమంత్ మాజీ మండల యువజన విభాగం అధ్యక్షుడు తాటి ప్రవీణ్, సిద్దెల వెంకటేశ్, శేషు, పుష్పాల సాయి, కంపాటి సొందు, బొర్రా రవి తదితరులు పాల్గొన్నారు.